# దగా చేసిన దమయంతి

శేషావతారం ఎం. ఎస్ సి. ప్యాసయ్యాడు. డిటెక్టివ్ నవలలు చదవడమంటే అతనికి మహా సరదా. పిత్రార్జితం చాలా ఉంది. అంచేత ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. కాని, ఉన్న డబ్బును ఖర్చు పెట్టుకుంటూ హాయిగా కాలం గడపటమంటే అతనికి ఎంచేతో ఇష్టం లేదు. ఏదో పని కల్పించుకొని, దాన్ని నెరవేర్చడంకోసం ఎంతకాలాన్నైనా వినియోగించేవాడు.

నెలలో రెండుమూడు వారాలు స్వగ్రామంలో ఉండడు, లేడికి లేచిందే పరుగన్నట్లు - తలచుకుంటే చాలు, ఎక్కడికో ప్రయాణమౌతాడు. ఈ వేళ విజయవాడలో ఉంటాడు; రేపు చూస్తే గుంటూరులో ఉంటాడు. ఎవరైనా కష్టాల్లో ఉంటే, అతని హృదయం మంచులా కరిగిపోతుంది. ఎవరైనా ఒకర్ని అన్యాయంచేస్తే, ఆ అన్యాయంచేసినవ్యక్తికి తగిన శాస్తిచేసి, అన్యాయం చేయబడినవ్యక్తికి సహాయం చేయకపోతే అతనిమనస్సు విలవిల తన్నుకుంటుంది.

శేషావతారం గురించి ఇంత ఉపోద్ఘాతం ఎందుకు రాయవలసి వచ్చిందంటే - అతను బెంగుళూరులో ఉన్నప్పుడు ఒక విచిత్ర సంఘటన జరిగింది. శేషావతారం ఒకరోజు కబ్బన్‌పార్కుకు షికారువెళ్ళాడు. అక్కడొకచోట సిమెంటుబల్లమీద ఒక వ్యక్తి రెండుచేతుల్లో తలదాచుకు కూర్చొని, వెక్కివెక్కి ఏడ్వటంచూశాడు. ఆ వ్యక్తి మాసిన గడ్డంతో, సంస్కారంలేని జుట్టుతో, చినిగిపోయిన దుస్తులతో చాలా దీనంగా ఉన్నాడు. అతన్ని చూడగానే శేషావతారం కాళ్లకు బ్రేకులు పడ్డాయ్. తిన్నగా ఆ సిమెంటు బల్లకేసి నడిచి, ఆ వ్యక్తి పక్కనే కూర్చున్నాడు.

ఆ వ్యక్తి వొంచిన తల ఎత్తకుండా ఇంకా అలాగే దుఃఖిస్తున్నాడు.

కాసేపయ్యాక శేషావతారం "అబ్బాయ్!" అని సంబోధించాడు మెల్లగా.

ఆ వ్యక్తి తల పైకెత్తి, శేషావతారం కళ్ళల్లోకి చూశాడు.

"నువ్వేమైనా కష్టాల్లో ఉన్నావా?" జాలిగా చూస్తూ ప్రశ్నించాడు శేషావతారం.

ఆ వ్యక్తి జవాబియ్యలేదు, మళ్ళీ తల వొంచుకున్నాడు.

"నిన్నే అబ్బాయ్!" శేషావతారం కాస్త హెచ్చు స్థాయిలో అన్నాడు. ఆ వ్యక్తి తల ఎత్తి, శేషావతారం కళ్లల్లోకి సూటిగా చూస్తూ అడిగాడు: "ఏం? మీరేమైనా ఆర్చేవారా, తీర్చేవారా?"

శేషావతారం చిన్నగా నవ్వాడు. ఆ యువకుని వీపుమీద చేత్తో తట్టుతూ" నేనెవరో నీకు తర్వాత తెలుస్తుందిలే. ముందు నీ కొచ్చిన కష్టమేమిటో చెప్పు నాయనా!" అన్నాడు.

ఆ యువకుడు కాస్సేపు మౌనం వహించాడు. "నాకీ ప్రపంచంలో 'నా' అన్నవాళ్లెవరూ లేరు. నాకు ఎలాటి సహాయం చేసేవారుకూడా లేరు. కాని, నా కష్టాలను మీతో చెప్పుకున్నందువల్ల నా హృదయం కొంతవరకూ తేలిక పడొచ్చు...." అంటూ ఇలా చెప్పసాగాడు:

జి. వి. జి. కృష్ణ

"...నా పేరు గిరిధర్. రసాయనిక శాస్త్రంలో కొంతకాలంపాటు కృషి చేశాను. చాలా పరిశోధనలు చేసి కొన్ని కొత్తగా కనిపెట్టానుకూడా. కాని, దురదృష్టవంతుణ్ణి నిలువునా నాశనమయ్యాను. నా ఆశాసౌధాలన్నీ కూలిపోయాయ్..." బావురుమన్నాడా యువకుడు.

"అబ్బాయ్, విచారించకు. ఆ మాటకొస్తే మన కళ్లెదుట ఎంతమంది ఆశాసౌధాలు కూలిపోవడం మనం చూళ్ళేదు? నీలాంటి యువకులు ఆమాత్రానికే బెదిరిపోకూడదు. ధైర్యం ఉంటే ఎప్పటికైనా మనమే జయిస్తాం. ఇంతకీ జరిగిందేమిటో చెప్పు నాయనా," అన్నాడు శేషావతారం.

గిరిధర్ కన్నీళ్లు తుడుచుకుంటూ ఇలా అన్నాడు: "నేనిక్కడ ఒక కాలేజ్‌లో డిమాన్‌స్ట్రేటర్‌గా పనిచేశాను. వచ్చే జీతం చాలేది కాదు. స్వంతంగా ఏదయినా వ్యాపారం చేయాలనిపించింది. ఉద్యోగంమాని, ఒకటి రెండు వ్యాపారాలు చేశాను. కాని, ఎక్కువ సంపాయించలేకపోయాను. ఒక వారంక్రితం నేనొక పరిశోధనలో విజయం సాధించాను."

గిరిధర్ హఠాత్తుగా ఆగాడు. షర్ట్‌జేబులోంచి ఒక చిన్న డబ్బీ తీసి శేషావతారానికి ఇచ్చాడు. శేషావతారం ఆ డబ్బీ మూత తీశాడు. అందులో బలపంలాటి కడ్డీ ఏదో ఉంది. ఆకడ్డీ చివర ముదురు గులాబీరంగు పూయబడి ఉంది. అదేమిటని అడిగాడు శేషావతారం.

"అదేమిటో నన్నడక్కండి. నే చెప్పలేను. నాగుండె తరుక్కుపోతుంది. కాని, ఈ విచిత్రం మాత్రం చూసి ఆనందించండి," అంటూ గిరిధర్ పైజామా జేబులోంచి మడత పెట్టబడిన ఒక పాత దినపత్రికను తీశాడు. "మీదగ్గర పెన్ ఉందికదూ? ఈ పేపర్ మీద ఏదైనా రాయండి," అన్నాడు ఆ పత్రికను శేషావతారానికి అందిస్తూ.

శేషావతారానికి ఏం రాయాలో సమయానికి తోచలేదు. చివరికి ఆ పత్రిక మీద ఒక చివరన 'పెసరట్టు' అని రాశాడు.

"ఆ బలపంతో మీరు రాసిన దానిమీద రుద్దండి," అన్నాడు గిరిధర్.

శేషావతారం అలాగే చేశాడు. క్షణకాలం తన కళ్ళను నమ్మలేక పోయాడు. నాలుగయిదుసార్లు ఆ బలపంతో రుద్దగానే, అతను రాసిన అక్షరాలన్నీ అదృశ్యమైపోయాయ్. శేషావతారం ఆ పత్రికను తన కళ్ళకు మరింత దగ్గరగా ఉంచుకొని చూశాడు. ఇందాక తను పెన్నుతో రాసినట్టు అక్కడ సూచనలుకూడా లేవు. ఆ చోటున పేపర్ నలిగిపోలేదు కూడా.

"ఇది బాంకుల్లోనూ, ఆఫీసుల్లోనూ చాలా ఉపయోగపడుతుంది. నాలుగు రోజులు రాత్రింబవళ్లు నిద్రాహారాలుమాని పరిశోధన చేసి దీన్ని కనిపెట్టాను. మామూలుగా ఉపయోగించే సిరాతుడిచే రబ్బరు కాయితాన్ని చింపుతుంది. కొంతమంది సిరా అక్షరాలను పోగొట్టటానికి కొన్ని రసాయనిక ద్రవాలను ఉపయోగిస్తారు. అవి చాలా ఖరీదైనవి. నే కనిపెట్టిన ఈ బలపాలు మాత్రం చాలా చవుక. సులభంగా, త్వరితంగా సిరా అక్షరాలను మాయం చేస్తాయి."

శేషావతారం తల ఊపాడు. "అవును. దీంతో నువ్వు వేనకువేలు సంపాయించవచ్చు," అన్నాడు చేతనున్న ఆ బలపాన్ని ఇటూ అటూ తిప్పిచూస్తూ.

గిరిధర్ మొహంలో మళ్ళీ విచారం అలుముకుంది. నిట్టూరుస్తూ, "అవును.

...ంపాదించవచ్చు. కాని, నేనిక సంపాదించలేను; సంపాదించ కూడదు. నే కనిపెట్టింది మరొకరి సొత్తు అయిపోయింది. దాని మూలంగా నేనొక్క కాణీ కూడా సంపాదించలేను" అన్నాడు అదో ఆవేశంలో.

"ఏం? ..ఎందుకూ"

"నేను ఈ పరిశోధనను కొనసాగించటానికి ఏ ముహూర్తాన ఉపక్రమించానో కానీ, నా దగ్గర చిల్లి గవ్వయినా లేకుండా పోయింది. అంచేత [illegible] రూపాయలకు ...వాచీని తాకట్టు పెట్టి, కొన్ని రసాయన ద్రవ్యాలను కొన్నాను. పరిశోధన ...గనేలోగా ఆ డబ్బు కూడా అయిపోయింది. ఎవరైనా పెట్టుబడి పెట్టే వాళ్ళుంటే, నేను భాగస్వామిగా చేరి, పెద్ద ఎత్తున ఈ సిరా...పే బలపాలను తయారు చేసి డబ్బు సంపాదించాలనుకున్నాను. దాదాపు ఎనిమిది రోజుల క్రితం పేపర్లో ఒక ప్రకటన చూసేసరికి నాలో ఆశలు చిగురించాయ్... చూడండి—" అంటూ తనవద్ద ఉన్న పేపర్లోని ఒక ప్రకటనను శేషావతారానికి చూపించాడు.

శేషావతారం ఆ ప్రకటనను చదువుతూండగా, గిరిధర్ గద్గద కంఠంతో అన్నాడు: "ఎవరైనా వ్యాపారం చేయదలిస్తే, భాగస్వామి పద్ధతుల్లో పెట్టుబడి పెటి సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నానని ఆ దమయంతి చేసిన ప్రకటనను చూశాను ఆమె చేత కొంత డబ్బు పెట్టుబడి పెట్టించి నే కనిపెట్టిన బలపాలను మార్కెట్టులో విరివిగా విక్రయింపజేసి, ఆమెకు చాలా లాభం చూపిద్దామనుకున్నాను. కాని దమయంతి అంత మోసం చేస్తుందని ముందు ఏమాత్రం ఊహించలేకపోయాను. వాటిని ఎలా తయారుచేశానో వివరంగా చెప్పాను వాటిమూలంగా స్వల్ప పెట్టుబడితో నే లక్షలకొలదీ ఎలా సంపాదించవచ్చో లెక్కలు వేసి చూపించాను. ఆమె సంతోషించింది ఆ బలపాలను కనిపెట్టినందుకు నన్ను అభినందించింది.

"నేను ఆ బలపాలను ఎలా తయారుచేశానో ఒక కాగితంమీద విపులంగా రాసి ...నన్ను వెళ్ళమంది. ఆమెకు రసాయనిక శాస్త్రం గురించి ఏమీ తెలీదుట. ఆమె తమ్ముడు బి యస్ సి చదివాడట. అతను ఊళ్ళో లేడనీ, వారంరోజుల తరువాత వస్తాడనీ అంది. అతనితో సంప్రదించకే తానేమీ చెయ్యలేనంది. నేను ఆ బలపాలను ఎలా తయారుచేశానో ఒక కాగితంమీద రాసిచ్చాను. నావద్ద ఉన్న బలపాల్లో ఒక రెండింటిని ఆమెకిచ్చాను. తన తమ్ముడు ఒప్పుకుంటే తను పెట్టుబడి పెట్టటానికి సిద్ధమేననీ, సరిగ్గా ఒక వారంరోజులయ్యాక నేవస్తే నాకే సంగతీ చెప్తాననీ అంది

"నేను నిన్న ఉదయం ఆమె యింటికి వెళ్తే, ఆమె పెదవి విరిచింది. ఆ బలపాలను ఇదివరకే ఎవరో తయారుచేస్తున్నారంది. అది పేటెంటు ఆఫీసులో రిజిస్టర్ చెయబడిందట కూడానూ. నేను ఆమెను మోసం చేయటానికి వచ్చానని బెదిరించింది.

"నేను నమ్మలేకపోయాను. ఆ బలపాలను కనిపెట్టింది నేనే. ఆ రహస్యం నాకొక్కడికే తెలుసు అటువంటప్పుడు ఆ బలపాలను ఇదివరకే ఎవరో తయారుచేస్తున్నారంటే ఎలా నమ్మగలను? ఒకవేళ ఎవరైనా తయారు చేసినా నేను ఉపయోగించిన రసాయనిక పదార్థాలనే ఎలా ఉపయోగించగలరు? తిన్నగా పేటెంట్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకెళ్ళి అక్కడొక గుమాస్తాను కలుసుకున్నాను అతని కాళ్ళూ, చేతులూ పట్టుకోగా చివరికి నాకొక ఫైల్‌ను చూపించాడు. అందులో నే కనిపెటిన బలపాలను నేనెలా తయారుచేశానో అచ్చం అలాగే రాయబడి వుంది. క్రితం రోజు నేను దమయంతికి రాసిచ్చిన విధంగానే అందులో ఉంది. కాని, దాన్ని దమయంతి తమ్ముడు విశ్వేశ్వరరావు కనిపెటినట్లుగా రాయబడి ఉంది రిజిస్ట్రేషన్ దమయంతి పేరుతో ఉంది నాకు పట్టలేనంత ఆగ్రహం వచ్చేసింది తిన్నగా దమయంతి ఇంటికెళ్లి ఆమెను నోటికొచ్చినట్లల్లా తిట్టేశాను. బెదిరించాను. ఆమె నన్ను నౌకరుచేత మెడపట్టి బయటికి గెంటించింది.

"అవును.. నేనేం చేయగలను. పోలీసు రిపోర్టు ఇస్తే దమయంతి మోసాన్ని ఎలా నిరూపించగలను? సాక్షులు లేరాయె. పైగా, నేను ఆ బలపాలు తయారుచేసే విధానాన్ని దమయంతికి తెలియజేసినట్లుగా రాత పూర్వకంగా ఏమీ లేదాయె అటువంటప్పుడు నే నేం చెయ్యను? అక్కడ్నించి ఏడుస్తూ వచ్చి ఇక్కడ కూర్చున్నాను..." గిరిధర్ ఆయాసంగా ఊపిరి పీల్చాడు.

"విచారించకబ్బాయ్!" అని బుజ్జగించాడు శేషావతారం. కాస్సేపు ఆలోచించాక "అబ్బాయ్!...లే...మా లాడ్జికి పోదాం ఈపూట నా అతిథిగా ఉండు. నేనివ్వేళ సాయంత్రం ఆ దమయంతి ఇంటికి వెళ్తాను నిన్ను అన్యాయంగా మోసం చేసినందుకు ప్రతిఫలంగా, ఆమెదగ్గర్నించి కొంత డబ్బు పరిహారంగా నీకు అందేలా చూస్తాను." అన్నాడు.

గిరిధర్ శేషావతారం కళ్ళల్లోకి ఆశ్చర్యంతో చూశాడు: "అదెలాగండి?"

"ఎలాగో నువ్వు నన్ను అడుగకు. నేనూ చెప్పను. అంతే. చూడు భాయ్, మన బుర్ర మట్టి బుర్రే ఐనా, ఒక్కోసారి ఇటువంటి సమయాల్లో అమోఘంగా పనిచేస్తుంది. అంచేత నీకా గొడవ అక్కర్లేదు. నేను ఆమె దగ్గర్నించి పరిహారంగా తెచ్చిచ్చిన డబ్బుతో నువ్వు కొన్నాళ్ళపాటు ఏ చీకూ చింతా లేక కాలం గడపొచ్చు. ఈలోగా కాలం వృథా చేయక తీవ్రంగా పరిశోధనలు సాగించు. ఇలాంటిదే మరేదైనా కనిపెట్టు. కొంత డబ్బును వెనకేసి దానితో నువ్వే కొద్ది పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించు ఈమారు నువ్వేదైనా కనిపెడ్తే, తయారుచేసే విధానాన్ని ఎవ్వరితోనూ చెప్పకూడదన్న విషయాన్ని మాత్రం గుర్తుంచుకో"

సాయంత్రం ఐదు గంటలయింది బెంగళూరు శ్రీనివాసపురంలో ఒక వీధిలో వెళ్తున్నారు శేషావతారం, గిరిధర్. "అదోనండి ఆ ఇల్లే" అన్నాడు గిరిధర్, దూరంగా ఉన్న ఒక ఇల్లు చూపిస్తూ.

శేషావతారం అటుకేసి చూశాడు.

"అదో-ఎవరో ఒకతను వస్తున్నాడు చూడండి-ఆ ఇతే" అన్నాడు గిరిధర్.

శేషావతారం కనుబొమలు ముడిచి చూశాడు. "ఒకవేళ ఆ వ్యక్తి దమయంతి తమ్ముడు అయివుంటాడేమో?"

"కావచ్చండి" అన్నాడు గిరిధర్.

"అతను వెళ్ళిపోనీ...అప్పుడే మనకు మంచిది," అన్నాడు శేషావతారం. కాస్సేపయ్యాక "సరే, నువ్వక్కడ ఒక హోటల్ ఉంది చూడూ...అక్కడికెళ్ళి కాఫీ తాగుతూ కూర్చో... నేను ఆమె ఇంటికి వెళ్ళొస్తా," అన్నాడు శేషావతారం.

గిరిధర్ కొంత దూరంలో ఒక హోటల్ ఉంటే - అందులోకి దూరాడు. శేషావతారం దమయంతి ఇంటికి వెళ్ళాడు.

"రండి...ఎవరండీ మీరు?" అంది దమయంతి, శేషావతారాన్ని చూడగానే.

"నా పేరు అహోబలరావు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో రిసెర్చ్ సెక్షన్‌లో పనిచేస్తున్నాను. మొన్న పత్రికలో మీరు చేసిన ప్రకటన చూశాను..."

"ఓ...అలాగా...కూర్చోండి," అంది దమయంతి, ఒక కుర్చీ చూపుతూ.

దమయంతికి దాదాపు నలభైఏళ్ళుంటాయ్.

స్థాపితము: 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.
కేటలాగు, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిష్టర్డు)
గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా
(వయా) తణుకు.

## ★ దగా చేసిన దమయంతి ★

పొడుగుకు మించిన లావుపాటి శరీరం. యౌవనదశలో ఆమె అందచందాలు ఎంతో మందిని ఆకర్షించి ఉండాలి. ఇప్పటికికూడా ఆమె కళ్ళలో కొంత ఆకర్షణ ఉందనే చెప్పాలి.

శేషావతారం ఓసారి ఆ హాలు నలుమూలలూ పరిశీలించాడు.

సమీపంలో రెండు టేబుల్స్ ఉన్నాయ్. ఒక టేబుల్‌మీద మైక్రోస్కోప్ ఉంది. మరో టేబుల్‌మీద పరిశోధన కుపయోగించే స్టాండు, బ్యూరెట్, పిపెట్ వగైరా గాజుసామానులున్నాయి.

శేషావతారం జేబులోంచి ఒక గోధుమ వర్ణపు సీసా తీశాడు.

"నేను కొత్తరకపు క్రోమియం ప్లేటింగ్‌ను కనిపెట్టాను. ఈ రోజుల్లో క్రోమియం పూత పూయటానికి ముందు నికెల్ పూత పూస్తారన్న సంగతి బహుశః మీకు తెలిసే ఉంటుంది. కాని, నేకని పెట్టిన విధానం చాలా చవుక, సులువు కూడానూ. కొన్ని రసాయనిక ద్రవ్యాల సంయోగంతో సునాయాసంగా క్రోమియం పూత పూయవచ్చు..." అంటూ శేషావతారం జేబునించి ఒక రాగి కానీ తీశాడు. "చూడండి," అన్నాడు. ఆ రాగి కానీమీద సీసాలోని ద్రవాన్ని జాగ్రత్తగా పోశాడు. జేబు రుమాలుతో ఆ కానీని రుద్దాడు. దమయంతి కళ్ళు జిగేల్ మన్నాయ్. కొన్ని క్షణాలలో ఆమె కళ్ళెదుటే ఆ రాగి కానీ- వెండి కానీగా మారింది.

"ఈ సీసాలోని ద్రవం పావలా కన్నా ఎక్కువ ఖరీదు చేయదు," అన్నాడు శేషావతారం, ఆ సీసాకు కార్కు బిగించి టేబుల్ మీద ఉంచుతూ.

దమయంతికి చాలా ఆశ్చర్యం వేసింది ఆమెలో ఏదో ఆశ మొలకెత్తింది. టేబుల్ మీదున్న ఆ సీసాకేసి మళ్లీ చూసింది. శేషావతారం సిగరెట్ వెలిగించి గుప్పున పొగ వదిలాడు. ఆ పొగలో దమయంతి కొక ఫాక్టరీ కన్పించింది. క్రోమియం ప్లేటింగ్ ఫాక్టరీ అది. కొంత మంది కార్మికులు ఎన్నో వస్తువులకు క్రోమియంపూత పూస్తున్నారు. ఆ


**కావలెను**

మా సరకులు విరివిగా ప్రచారము చేయుటకు ఆంధ్రలో ఆర్గనైజర్లు కావలయును. రు 100/- జీతము రోజు 1 కి 3/- T.A. యివ్వబడును. దరఖాస్తుతో మీ అడ్రసుగల పోస్టలుకవరు పంపండి.

**I. C. T. D. Company** (Regd.)

Villivakam, MADRAS


వస్తువులన్నీ వెండిలాగా తళతళ మెరుస్తున్నాయి. దమయంతి చివాలున శేషావతారంకేసి తిరిగింది. "ఆసీసాలోని ద్రవాన్ని మీరెలా తయారుచేశారు?"

"ఓ...అందులో చాలా రసాయనిక ద్రవాలు మిశ్రమమై ఉన్నాయ్. నేచెప్తే మీకు తెలుస్తుందా?" అన్నాడు శేషావతారం.

"నాకు రసాయనిక శాస్త్రంగురించి ఏమీ తెలియదు. మాతమ్ముడికి తెలుసు. వాడు బి. యస్ సి. చదివాడు. వాడిప్పుడు ఊళ్లో లేడు. వారంరోజుల్లో వస్తాడు. మీరు ఆ ద్రవాన్ని ఎలా తయారుచేస్తారో నాకొక కాగితంమీద రాసిచ్చి వెళ్ళండి. మాతమ్ముడు రాగానే వాడితో చర్చిస్తాను. వాడు తప్పకుండా ఒప్పుకుంటాడు..ఎంచేతంటే ఈకాలంలో క్రోమియం ప్లేటింగుకు చాలా విలువ ఉంది" అంది దమయంతి.

"మీ తమ్ముడు రావటానికి ఇంకోవారం అవుతుందా?" నిట్టూర్చాడు శేషావతారం.

"ఏం?" అంది దమయంతి, శేషావతారం కళ్ళలోకి ప్రశ్నార్థకంగా చూస్తూ.

"ఇంకో వారంవరకూ నేను ఆగగలనా? లాభంలేదండి నేనీ ద్రవాన్ని పరిశోధించటానికి దాదాపు రెండువేలరూపాయలవరకూ ఒక కాబూలీవాలాదగ్గర అప్పుచేశాను. వాడికి ఈ సాయంత్రంలోగా వడ్డీతో సహా రు. 25,00 చెల్లించలేకపోతే నాగదికి సీలు వేయిస్తాడు.

అంచేత రేపు ఉదయం వరకూ ఆగలేను. మీకు పెట్టుబడి పెట్టటానికి ఇష్టం లేకపోతే నిర్మొహమాటంగా చెప్పేయండి. నేను మరెక్కడికైనా వెళ్ళి ప్రయత్నిస్తాను ఇటువంటి ద్రవాన్నినే కనిపెట్టి తయారుచేయబోతున్నానన్న సంగతి తెలిస్తే చాలు - పెట్టుబడిపెట్టడానికి అనేకమంది ముందుకు వస్తారు, అంటూ లేచాడు శేషావతారం.

"కూర్చోండి," అంది దమయంతి. శేషావతారం మళ్ళీ కూర్చున్నాడు.

"ఐతే ఇటువంటి ద్రవాన్ని తయారు చేయడం మూలంగా ఎంత లాభం వస్తుంది? కుతూహలంలో ప్రశ్నించింది దమయంతి

"చూడండి ... ఈ సీసాలో ఉన్న ద్రవాన్ని తయారుచేయటానికి ఖర్చు పైసకు మించదు. మనం ఈరెండు ఔన్సుల సీసాను పావలాకు అమ్మవచ్చు. ఈ ద్రవాన్ని మనం పెద్ద ఎత్తున పబ్లిసిటీచేసి మార్కెట్టులోకి ప్రవేశపెడ్తే, మాసం మాసం మనకు ఐదు వేలకు పైగా లాభం వస్తుందని ఢంకా బజాయించి చెప్పగలను."

దమయంతి కాస్సేపు ఆలోచనలోమునిపోయింది. ఏదో యోచన తోచినదాని మల్లే ఉన్నట్లుండి చిటిక వేసింది ఆ...ఇ చూడండి ఈ వేళ సాయంత్రంలోగా మీరూ 2,500 లను ఎవరికో ఇవ్వాలన్నారుగా ఆ డబ్బును నేనిప్పుడు మీకిస్తాను. సొమ్మును వ్యాపారం చేసేటప్పుడు మన సర్దుకోవచ్చు. ముందు మీరు ఆ ద్రవాని ఎలా తయారుచేశారో నాకొక కాగిత మీద రాసియ్యండి" అంది దమయంతి.

శేషావతారం సందేహిస్తున్నట్లు న చాడు.

"మీరేం ఆలోచించక్కర్లేదు. య్యండి". .కావలిస్తే-చూడండి," అం దమయంతి మూలనున్న ఒక బీర్వా కెళ్ళి అందులోంచి, ఒక బలపా తెచ్చింది. "చూశారా ఈ బలపాలను దీన్ని ఎవరో గిరిధర్ అనే అతను పెట్టాడు. అతను ఈ బలపాన్ని తయారుచేశాడో నాకొక కాగితం రాసిచ్చిపోయాడు. అప్పుడు కూడా తమ్ముడు ఇట్లో లేడు. వాడు వచ చూపించి, వాడితో చర్చించాను. వ ఒప్పుకున్నాడు. ఈవేళ ఉదయం ఆ గిరి వచ్చాడు. అతనితో మేము అన్నీ సం దించి ఒక నిర్ణయానికి వచ్చాం. వ మాసంలో ఒక మంచిరోజు చూసుకుని బలపాల ఫాక్టరీ ప్రారంభిస్తాం" అన్నది.

"నిజంగా మీలాంటి బీదవారికి మీ చేస్తున్న సేవ అమోఘం!" అన్నాడు శేషావతారం.

"అసలింతకీ ఈ బలపం గురించి మీతో చెప్పలేదు" అంటూ దమయంతి ఒక కాగితం మీద పెన్నుతో రాసి, ఆ బలపంతో రాసిన అక్షరాలను తుడుపేసింది. శేషావతారం ఆశ్చర్యపోయినవాడికి మల్లే ఆ బలపాన్ని చేతికి తీసుకున్నాడు. ఇటూ అటూ తిప్పి చూశాడు. తర్వాత సమీపంలో టేబుల్ మీదవున్న మైక్రోస్కోప్ దగ్గరి అందులో ఆ బలపాన్నుంచి పరీక్షించిన నటించాడు. అతని మొహం వికసించి "ఆ!...తెలిసింది. ఈ బలపాన్ని తయారుచేశారో తెలిసింది" అనా సంతోషంగా.

దమయంతి విస్తుపోయింది. ఎలా త చేయవచ్చో చెప్పండి" అంది

శేషావతారం ఒక కాగితంమీద లెక్కలు వేసి, తర్వాత ఏదో రాసిచ్చా దమయంతి అది చదువుకొని మరింత ఆశ పోయింది. "నిజంగా మీరు సావ శాస్త్రవేత్తలుకారు. చాలా అనుభవ వారు. ఆ గిరిధర్ కూడా ఈ బల

## రాజీమార్గం

ఒక రైలు పెట్టెలో ఇద్దరాసాములు చేరి కిటికీ తెరవాలా మూయ్యాలా అన్న విషయమై తగవులాట ప్రారంభించారు. ఎంతకీ తెగక, స్టేషన్‌లో రైలాగగానే, గార్డుని పిలిచారు.

"కిటికీ కనక తెరిచి ఉంచితే జలుబుచేసి మలేరియా ముంచుకొచ్చి చస్తాను. అందుకని మూయించి తీరాలి" అన్నాడు మొదటి ఆసామి.

"మూస్తే, ఊపిరి సలపక ఉక్కిరిబిక్కిరై చచ్చి ఊరుకుంటా తెలుసా? తెరిచే ఉంచాలి" అన్నాడు రెండో ఆయన.

గార్డుకి ఏమీ తోచడం లేదు.

"దానికి ఒకటే మార్గం ఉంది - ముందర కాస్సేపు కిటికీ తెరవాలి. దాంతో ఒకడు గుటుక్కుమంటాడు. ఆ పైన కాస్సేపు మూసిఉంచితే రెండో వాడు హరీమంటాడు అక్కడితో మా అందరికీ పీడ విరగడై గోల అణిగిపోతుంది" అన్నాడు ఆ ఘార్సుతో విసుగెత్తిన మరో ప్రయాణీకుడు గార్డు చెవులో.

రు రాసిచ్చిన విధంగానే తయారుగాదు" అంది.

"ఊ...ఇంతకీ ఏం తేల్చారో చెప్పండి... త్వరగా వెళ్లాలి అన్నాడు శేషావతారం.

"చెప్పాకదండీ...మీరు ఆ ద్రవాన్ని యారుచేశారో రాసియ్యండి. నేను రూ. 2,500 ఇప్పుడే ఇస్తాను. ట్బుతో మీరు మీ అప్పును తీర్చేయండి. ఒక వారం రోజులయ్యాక ఇక్కడికి రావొచ్చు" అంది.

"సరే..." అంటూ టేబుల్ మీదున్న ఒక లెటర్ పాడ్‌ను తీసుకున్నాడు. "మరి మీకు రసాయనికశాస్త్రంలో ఏమీ తెలియదన్నారుగా!" అన్నాడు.

"మాతమ్ముడికి తెలుసని చెప్పానుకదండీ" అన్నది దమయంతి.

శేషావతారం ఆ లెటర్ పాడ్‌లో ఇలా రాశాడు:

$Cu + Hg + Hno_3 + Sa = CuHgNo_3 + H_2O + NO_2$

దమయంతి ఈలోగా వెళ్ళి రూ 2,500 లు తెచ్చి శేషావతారానికి ఇచ్చింది. శేషావతారం తను రాసిన కాగితాన్ని లెటర్ పాడ్‌లోంచి చింపి ఆమెకిచ్చాడు. "ఇది మీతమ్ముడికి బాగా తెలుస్తుంది" అంటూ తాను ఆ ద్రవాన్ని ఎలా తయారుచేశాడో వివరంగా చెప్పాడు.

"ఈ వేళ సోమవారంకదండి. వచ్చేసోమవారం ఉదయం 10 గంటలకి మీరిక్కడ ఉండాలి. ఫోంచేసి రాకండి-ఇక్కడే ఫోం చేద్దురుగాని, ఆనాడు మీరు మాఅతిథి" అంది దమయంతి కృత్రిమసంతోషంతో.

శేషావతారం దమయంతిదగ్గిర సెలవుతీసుకుని బయలుదేరాడు. ఆసమయానికి గిరిధర్ హోటల్లోంచి బయటికివస్తున్నాడు. శేషావతారం అతన్ని కలుసుకోగానే జేబులోంచి నోట్లకట్టలను తీసిచ్చాడు. "ఇందా భాయ్... ఈడబ్బు తీసుకో. నేచెప్పినట్లు ఈడబ్బును సద్వినియోగంచేసుకో. భగవంతుడు నీకు సర్వదా జయంకలిగిస్తాడు..." అని ఆశీర్వదించి, గిరిధర్ జవాబుకు ఎదురు చూడకుండానే అక్కడ్నించి వడివడిగా వెళ్ళిపోయాడు.

దమయంతి, తనతమ్ముడు ఇంటికి రాగానే "ఒరేయ్ మురళీ! మనఅడ్వర్టైజ్‌మెంట్ చూసి ఈ వేళ మరొక వెర్రివెంగళాయ్‌వచ్చి మన టోపీలో పడ్డాడు. వాడిపని ముగించి పంపించేశాను. క్రోమియం ప్లేటింగ్ రా తమ్ముడూ! లక్షలు సంపాదించవచ్చు!" అని ఆనందంతో ఉక్కిరిబిక్కిరిఅవుతూ, శేషావతారం అక్కడ వదలిపోయిన సీసాను తమ్ముడికిచ్చి, అంతా వివరంగా చెప్పింది.

శేషావతారం రాసిచ్చిన కాగితాన్ని చూడగానే "మోసపోయావు అక్కయ్యా" అని అరిచాడు ఆమె తమ్ముడు.

"ఏమిట్రా!" అంది దమయంతి గాబరాగా.

"ఇందులో ఏమీ లేదు అక్కయ్యా! Cu అంటే కాపర్-రాగి. Hg అంటే మెర్క్యురీ - పాదరసం. $HNO_3$ అంటే నైట్రిక్ ఆసిడ్-నత్రికామ్లము. దీని అర్థమేమిటంటే, సజల నత్రికామ్లములో కొంత పాదరసాన్ని పోసి ఆ మిశ్రమాన్ని రాగివస్తువుమీద పోస్తే నత్రికామ్లము ఆ రాగి వస్తువుమీద కొంత భాగం తినేస్తుంది. పాదరసం ప్రభావం మూలంగా ఆ రాగి వస్తువుమీద అమాల్గం ఏర్పడుతుంది. అదే $CuHgNO_3$ ఇది వెండిపూత పూసినట్లు అగుపిస్తుంది. అందులోని మిగతా పదార్థాలు విభాజకమై $H_2O$ అంటే - జలము, $NO_2$ అంటే - నైట్రొజెన్ డై ఆక్సైడ్ ఏర్పడుతుంది. కొంతసేపయ్యాక ఆ పాదరస సంబంధమైన అమాల్గం క్రమేణా నశించి, మళ్ళీ ఆ రాగివస్తువు యథాప్రకారం రాగిరంగుకి వచ్చేస్తుంది. ఆ పూత ఎక్కువసేపు ఉండదు అంతే! ఇందులో కొత్త ఏమీ లేదు. ఏ హైస్కూల్ కుర్రాడికైనా ఇది తెలుస్తుంది. కాని అతను రాసిన 'SA' అంటే ఏమిటో నాకు అర్థం కాకుండా ఉంది. అదేమిటో నాకింతవరకూ కెమిస్ట్రీలో రాలేదు. వా డెవడో నీకళ్ళల్లో దుమ్ముకొట్టి పోయాడక్కయ్యా," అంటూ తన అక్కకేసి చూశాడు. ఆమె ఎప్పుడో కుర్చీలో మూర్ఛపడి పోయిఉంది.

దమయంతి పోలీసులకు రిపోర్టిచ్చింది. దొంగ పేరుతో, మారువేషంలో ఆమె ఇంటికి వెళ్ళిన శేషావతారాన్ని పోలీసులు ఎలా పట్టుకోగలరు? అసలింతకీ దమయంతి శేషావతారానికి రూ. 2,500 ఇచ్చినట్లు వ్రాతపూర్వకంగా ఏమీ లేదు.

శేషావతారం ఆనాటి సాయంత్రమే బెంగుళూరు వదలి వెళ్ళిపోయాడు. దమయంతి దుఃఖంతో ఒక్క రోజులోనే ఏ ఐదు పౌండ్ల బరువో తగ్గిపోయి ఉంటుంది. కాని, ఆమె తమ్ముడుమాత్రం ఒక విషయం గురించి సతమతమై పోతున్నాడు. శేషావతారం రాసిచ్చిన దానిలో 'SA' అంటే ఏమిటో అతని కింతకీ బోధపడలేదు. రసాయనిక శాస్త్ర ప్రవీణులు కొంతమందిని కలుసుకున్నాడు. వాళ్ళుకూడా ఆ 'SA' అనేది రసాయనిక శాస్త్రంలో ఎక్కడా లేదన్నారు.

దమయంతి తమ్ముడికి తలక్రిందులా తపస్సు చేసినా తెలియక పోవచ్చుగాని. 'SA' అంటే 'శేషావతారం' అన్న సంగతి పతలకు ఈపాటికి తెలిసేఉంటుంది.

★




నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 రో. డబ్బి రు. 3-4-0 పోస్టేజి అ 15.

పి. సి. ఏ. అండ్‌కో, పెరిదేపి, నెల్లూరుజిల్లా.